# వడ్లగింజలో బియ్యపుగింజ

- ఎ. సువర్ణ



నిద్ర నుండి మెలకువ వచ్చినా బెడ్ మీద నుంచి లేవకుండానే సంకర్షణ పైన తిరుగుతున్న సీలింగ్ ఫాన్‌నే చూస్తున్నాడు.

"అమ్మ నాన్నా వచ్చారు.... సంకర్షా.... నీతో మాట్లాడడానికే వచ్చారు..... తొందరగా లేచి కిందికి రా...." అని భార్య సింధు చెప్పి వెళ్లాక సింధు మీద చెప్పలేనంత కోపం వచ్చింది సంకర్షకు.

కింది నుంచి అత్తగారు మామగారు మాట్లాడుకోవడం సంకర్షకి వినిపిస్తున్నదే కానీ, ఏం మాట్లాడుకుంటున్నదీ స్పష్టంగా తెలీడం లేదు.

పాపాత్మురాలు....! రాత్రి అన్నంత పనీ చేసింది సింధు..... ఇంకా పూర్తిగా తెల్లారకముందే అమ్మ నాన్నలకు ఫోను చేసి రప్పించింది.

రాత్రంతా సరిగ్గా నిద్రలేక బరువెక్కిన కళ్లను రెప్పలు మొయ్యలేమంటున్నాయి..... మనసు పక్క మీది నుంచి లేవమంటున్నా శరీరం లేవనంటున్నది.... సింధు వచ్చి లేవమని చెప్పి వెళ్లాక లోపలున్న మత్తు వదిలిపోయింది.... ముచ్చెమటలు దిగబోస్తున్నాయ్యి..... ఎవరైనా వచ్చి ఫ్యాన్ స్పీడ్ పెంచితే బాగుండుననిపించింది సంకర్షకి.

ఎవరొచ్చి చేస్తారు.... తప్పదు.... పక్క మీద నుంచి లేవాల్సిందే.... ఆఫీసులో ఏవో అర్జెంటు పనులున్నాయ్యని తప్పించుకు పోవడానికి వీలులేదే.... ఇవ్వాళ ఆదివారం.

మళ్లీ సింధు గది లోపల కొచ్చింది.... ఏమిటి ఇంకా లేవలేదా.....? అమ్మ నాన్నా



## నేను అలాంటిదాన్ని కాను!

అవారాభవరేన్ ఆల్బమ్ ద్వారా పాప్‌సింగర్‌గా దేశాన్ని ఉర్రూతలూగించిన హేమాసర్‌దేశాయ్ ఇంతవరకూ మూడు ఆల్బమ్స్‌ని మాత్రమే అందివ్వగలిగింది. అలాగే ఇంతవరకు కేవలం ముప్పై పాటల్ని మాత్రమే పాడగలిగింది. ఆశ తర్వాత అంత గొప్ప సింగరై ఉండి ఇన్ని తక్కువ పాటలు పాడ్డానికి గల కారణం ఏవిటని అడిగితే!

అవకాశాలు కొందరికే వస్తాయి.... అవసరాలు తీర్చుకోడానికి అందర్నీ ఇంటికి పిలిచి విందులూ... మందులూ ఇవ్వవలసిన అగత్యం లేదు. నా టాలెంట్ నచ్చి అవకాశాలిస్తే పాడతాను. లేదా హాపీగా ఆల్బమ్స్ ప్రిపేర్ చేసుకుంటాను అంటోంది (ఈ అవకాశాలు మాత్రం ఎలా వచ్చాయంటారు?)

అర్జెంటుగా ఏదో మాట్లాడాలిట....!

"ఏం మాట్లాడాలిట.....?" ఏమీ తెలియనట్లు అడిగిన భర్త ముఖంలోకి చూసింది సింధు. అప్పుడే భర్త భార్య మొహంలోకి చూశాడు.

సింధు రాత్రి నిద్రపోయినట్లు లేదు..... కళ్ళు ఎర్ర పడ్డయ్యి రాత్రంతా నా మీద అమ్మ నాన్నలకు ఏం చెప్పాలా అని కుట్ర పన్నినట్లున్నది.

భర్త అనుమానాన్ని నిజం చేస్తున్నట్లుగా "నేనే రమ్మని ఫోను చేశాను...." అన్నది.

"తొందరగా దంత ధావన చేసుకుని కిందికి రా.... బ్రేక్ ఫాస్ట్‌కి అందరూ నీ కోసం వెయిట్ చేస్తున్నారు.... అని సింధు భర్తకు చెప్పి వెళ్లింది.

"ఫోను చేసి రప్పించిందిట.... పెద్ద ఘనకార్యం చేసింది ఛా.... ఛా.... పుట్టిల్లు ఇంత దగ్గరగా ఉంటే పెళ్లాలకు పట్ట పగ్గాలుండవు.... ఇహ ఫోన్లు అక్కడా ఇక్కడా ఉండడం మహా సౌకర్యం."

అనుకుంటూ కోపంగా బాత్‌రూమ్‌లోకి దూరాడు సంకర్ష.

"ఇప్పుడు నేనేం మహా అపరాధం చేశానని ఈ పంచాయితీ" నిన్నరాత్రి స్నేహితులతో కాస్త సురాపానం చేశాను.... అప్పుడప్పుడు స్నేహితులతో చేసే మద్య సేవనం పెళ్లి అయాక పూర్తిగా మరిచిపోయాను.

"నిన్న శనివారం వీ కెండ్.... అపురూపంగా వచ్చిన చిన్ననాటి నేస్తాలతో డ్రింక్ పుచ్చుకోక తప్పలేదు."

చాలా రోజుల నుంచీ మద్యం తీసుకోకపోవడం.... స్నేహితుల బలవంతం వల్ల ఓ రెండు పెగ్గులు అధికంగానే కడుపులోకి వెళ్లింది అమృతం.... ఆ అమృతం సేవిస్తే జరామరణాలుండవు..... ఈ అమృత సేవనం వల్ల జరామరణాల మాట దేముడెరుగుగాని కడుపులో తిప్పడం వికారం మొదలైనయ్యి.... భళ్లున వాంతి చేసుకున్నాను.

నా చుట్టంతా కాంతి అలుముకున్నట్లుగా ఆల్కాహాల్ కంపు అలుముకున్నది..... ఎలాగో ఇంటి కొచ్చి తలుపు కొట్టగానే తలుపు తీసిన సింధు నా వాలకం చూసి..... అయ్యో నువ్వు తాగుబోతువా.... అని అసహ్యంచుకుని ముక్కు మూసుకు లోపలకెళ్లింది.

అంతవరకు ఇది వరకు అప్పుడప్పుడు తాగుతానన్న సంగతి అసలు తెలీదు.... హఠాత్తుగా తాగి వచ్చిన నన్ను చూసి సింధు ధడుచుకుందనే చెప్పాలి.

కాసేపటికి ధడుపు స్థానంలో ధైర్యం చోటు చేసుకుంది.

"మా అమ్మ నాన్నలకు ఫోను చేసి ఇప్పుడే ఈ సంగతి చెప్పి రెండులో ఒకటి తేలుస్తాను..... నాకు పెళ్లి చెయ్యండో అని నేనేం మొత్తుకోలేదు..... ఇలాంటి తాగుబోతుకిచ్చి నా గొంతు కోశారు..." అంటూ ఆవేశంగా ఫోను దగ్గరకు పరిగెత్తబోతున్న సింధుని ఆపి చాచి లెంపకాయ కొట్టాను.... తరవాత సణుక్కుంటూ పక్క మీద వాలడం మాత్రమే గుర్తు.

షవర్ విప్పి షవర్‌కింద నిల్చున్న సంకర్ష 'మామయ్య గారు ఏం అడుగుతారు.....? ఆ.... ఏం అడుగుతారు. ఏమండీ అల్లుడుగారూ మీరిలా తాగొచ్చి అమ్మాయిని చెయ్యి చేసుకోవడం ఏం బాగాలేద'నా....? అలా నన్నో అపరాధిని చేసి కేసు విచారించడం నాకసలు ఇష్టం ఉండదు.... కోర్టులో బోనులో నిల్పో పెట్టి విచారించినట్లుగా....

"పెళ్లి చేసుకున్నానన్న ఒకే కారణానికి నా ఇష్టా అయిష్టాలన్నింటికి నీళ్ల వదలాలనే రూల్సు ఏం లేదే..... అందుకు నేనూ తగిన విధంగానే జవాబు చెప్తాను..... 'మామయ్యగారూ నన్ను మీరిట్లా నిలదియ్యడం ఏం బాగుండలేదు...... నా పర్సనల్ మేటర్స్‌లో జోక్యం చేసుకునే హక్కు మీకు నేనివ్వలేదు.....' అని అంటే మరీ మొహాన కొట్టినట్లుగా ఉంటుందేమో...!"

'మామయ్యగారూ మనమసలు ఆ టాపిక్ గురించే మాట్లాడద్దు....' అని శాంతంగా, నిధానంగా అంటే ఆయనకు అలుసవుతుందేమమో....!

'అల్లుడూ సింధు మా ఏకైక సంతానం..... మా అమ్మాయిని చాలా గారాబంగా పెంచామంటూ ప్రారంభిస్తే.... నో..... ఎంత వాడిగా వేడిగా చెప్పడానికి వీలవుతుందో అంత పరుషంగాని టాపిక్‌క్కి మొదట్లోనే ఫులిస్టాప్ పెట్టెయ్యాలి..... అంతటితో సంకర్ష మనసు ఆలోచించడం మానలేదు.

ఆయన మొండిగా ఉంటే, మాటలు వాడిగా ఉంటే..... ఇప్పుడంతా ఆ కాలంలోలా పెళ్లాలు మొగుళ్లకి అణిగి మణిగి ఉండడం లేదు. తల్లిదండ్రులు కూతుర్ని అల్లుడు బాధిస్తే, కొట్టినా తిట్టినా ఆ మొగుడే గతి అని పతివ్రతా ధర్మాలు బోధించడం లేదు..... అనుకునేసరికి సంకర్షకి కొంచెం జంకుగానే ఉంది.... కానీ వెంటనే ధైర్యం తెచ్చుకున్నాడు.

ఓరి ఫూల్ అలా ఉండి పోతావేమిరా..... ఆడ పిల్లలా.... పగ్గాలు నీ చేతనే ఉన్నయ్యిగా.....! మీరనుకున్నదానికి విరుద్ధంగా నేనున్నాననిపిస్తే మీకు మీ అమ్మాయిని నిక్షేపంగా మీ ఇంటికి తీసికెళ్లండి..... మీ ఇంట్లోనే ఉంచుకోండి. అన్న బ్రహ్మాస్త్రం ఆయన మీదికి వదిలితే బెదిరిపోతాడు మానవుడు...... అనుకున్న సంకర్షకు ఖుషి అయింది. ఆ సంతోషంతోనే స్నానం పూర్తి చేశాడు.


డ్రస్ చేసుకుని సాధ్యమైనంతగా మొహం ముట ముట లాడించుకుంటూ కిందికొచ్చాడు సంకర్ష.

హాలులో సోఫాలలో కూర్చున్న అత్తమామలను చూస్తూనే "ఓ! మామయ్యగారు, అత్తయ్యగారు..... నమస్కారం.... వచ్చి చాలా సేపైందా.... ఎలా ఉన్నారు...." అన్న సంకర్ష మాటలలో అప్యాయతే ఉంది కానీ కోపం లేదు.

## నేరస్థుడు

అజయ్ జడేజా ఎలా ముద్దాయిలా ముఖం పెట్టాడో గమనించారా? కారణం ఏవనుకుంటు న్నారు. ఇటీవల అతని భార్య "తన పుట్టిన రోజున షూటింగ్ నుండి తొందరగా రమ్మని అభ్యర్థించిందట. బ్యాటూ - బాలూ మధ్య జీవితం గడపిన అజయ్ ఫ్లడ్ లైట్స్ మధ్యకొచ్చేసరికి మొత్తం మరిచిపోయాడట. షూటింగంతా అయిపోయి ఇంటి కొచ్చాక గుర్తుకొచ్చిందట, ఆ రోజు భార్యామణి బర్త్‌డే! అని. అందుకే ఈ ఎక్స్‌ప్రెషన్!





# ఎవరికుంది?

ఈ మధ్య సంజయ్‌దత్ విరుచుకుపడ్డాడు. కోర్టులోనూ, బయట అంతరాత్మ సాక్షిగా నిజం చెప్పు అంటారు. 'నిజం' చెప్పడానికి అంతరాత్మే కావాలా? దాన్నెవరైనా చూశారా? ఆ మాత్రం దానికి అంత బిల్డప్ ఎందుకు? ఆ మాటకొస్తే అంతరాత్మ ఎంతమందికుంది? ఎవరికుంది?

"బాగున్నాము నాయినా.... ఇప్పుడే వచ్చాము..... మీరెట్లా ఉన్నారు...." అని అల్లుని కుశలం విచారించారు అత్తమామలు.

సింధు వచ్చి అందర్నీ బ్రేక్ ఫాస్ట్‌కి రమ్మని పిలిచింది.

సాంబారు అల్లం పచ్చడి కారం పొడితో తెల్లగా మల్లె పూలలా ఉన్న ఇడ్లీలను ఆరగించారందరు.

"నాన్నా మీ అల్లుని ఏదో అడుగుతారన్నారుగా....!" అని సింధు ప్రారంభించేసరికి సంకర్షకి పాలక మారింది..... అదో వంకతో అతను ముందుగా డైనింగ్ టేబులు ముందు నుంచి లేచాడు.

బ్రేక్ ఫాస్ట్ పూర్తి చేసి వచ్చి మళ్లీ అందరూ హాల్లోకి వచ్చి సోఫాలలో ఆశీనులైనారు.

సింధు భర్త దగ్గరగా వచ్చి "కాఫీ తాగుతావా..... డ్రింక్ తాగుతావా....." అని అడుగుతూ తండ్రివైపు చూసింది.

"అల్లుడుగారూ ఇవ్వాళ మీకే తొందర పనులు కానీ, ఆఫీసు కెళ్లే పని లాంటివేవీ లేవుగా...?" మామగారు అల్లుని అడిగారు.

అల్లుడు సమాధానం చెప్పేంత లోగానే "అహా ఏం లేదు..... ఓ మొక్కు ఉంది అది తీర్చుకుందామనే....." అని అడిగాడు మామగారు.

సంకర్ష జవాబు చెప్పేంతలోగానే సింధు "ఇవ్వాళంతా ఆయనకే పనులు లేవు..... 'ఫ్రీ'యే నాన్నా...." అని భర్త చెప్పాల్సిన జవాబు తనే చెప్పింది.

"అయినా నాన్నా నాకు తెలీకుండా ఎవరికి ఏం మొక్కులు మొక్కారు?" అడిగింది కూతురు.

ఈ మొక్కు మూలంగా తన కొచ్చిన ఆపద తొలగిపోదా అని మనసులో అనుకుంటూ "ఏం మొక్కండీ మామయ్యగారూ...." అని అడిగాడు అల్లుడు.

"యాదగిరి నరసింహస్వామికి మొక్కిన మొక్కు మీ ఇద్దరిని కూడా తీసికెడదామనే ఆదివారం పెట్టుకున్నాము....." అన్న మామగారి మాటలు అల్లునికి కోపం తెప్పించినయ్యి.

"అరటి పండులోకి ముల్లు గుచ్చినట్లు అంటారేమిటండీ మామగారూ..... డైరక్టుగానే అడగొచ్చుగా.... గుడి గోపురానికి తీసికెళ్లి తిట్టాలనుకుంటున్నారా అని మనసులో అనుకున్నా, సంకర్ష "ఏమని మొక్కుకున్నారండీ మామయ్యగారూ....." అడిగాడు.

"సింధుకు మంచి భర్తలభించి సుఖ సంతోషాలతో ఉంటే యాదగిరి గుట్టకొచ్చి స్వామికి అర్చన అభిషేకాలు చేసి ఆ పూట బీదలకు అన్న దానం చేస్తానని మొక్కుకున్నాను...." అన్న మామగారి మాటలు సంకర్షకు ఆశ్చర్యం కలిగించినా మామగారి దృష్టిలో తను మంచి భర్త నన్న అభిప్రాయానికి సంతోషంగా ఉంది కానీ సింధు.....

"ఆ... సుఖ సంతోషాలు పొంగి పొర్లుతున్నయ్యి.... తుడవడానికి బట్టలేక అందులో తేలుతున్నాను....." అని కోపంగా అన్నది.

"నువ్వు ఊరుకోవే సింధూ....." అని అమ్మ కూతుర్ని మందలించింది.

"అల్లుడుగారూ మీకు ఇవ్వాళ టైర్డ్‌గా ఉండి ఇంట్లోనే ఉండి రెస్ట్ తీసుకోవాలనుకుంటే మరో రోజు వెడదాము....." అన్న మామగారి మాటలకు అమ్మో ఇంట్లో ఉండడమే మీ అందరితోను.... అందరూ కలిసి భూకంపాన్నే సృష్టిస్తారు.... అందులోనే పాతుకుపోతాను" అనుకున్న సంకర్ష "అలా ఏం లేదండీ మామయ్యగారూ..... యాదగిరి గుట్టకి వెళ్లి మొక్కు తీర్చుకువద్దాము...."

అందరూ కారులో యాదగిరి గుట్ట బయలుదేరారు.

గుళ్లో పూజ అభిషేకాలు, అర్చనలు పూర్తి చేశారు. బీదలకు అన్న దానం చెయ్యమని గుడి పూజారి గార్కి పైకం ఇచ్చాడు సింధు తండ్రి.

కొండ దిగి కిందికొస్తూంటే దారి పక్క కొంతమంది అబ్బాయిలు జంబుఖానా పరుచుకుని పగటి పూటే మందు పార్టీ చేసుకుంటున్నారు. అది చూసిన సింధుకు గంగవెర్రు లెత్తింది.

"రాస్కెల్స్..... ఇలాంటి తాగుబోతుల్నందరిని వరసగా నిలబెట్టి షూట్ చేసెయ్యాలి...." అన్న సింధు మాటలు సంకర్షకు కోపం తెప్పించినయ్యి. అయినా నోరు విప్పలేదతను.

"నేనెందుకు ముందుకుండాలి..... వాళ్ల నాన్ననే అడగనీ అప్పుడే సమాధానం చెప్తాను...." అనుకుని మౌనంగా ఉండిపోయాడు సంకర్ష.

సాయంత్రానికి ఇంటికొచ్చేశారందరూ. "ట్రిప్ చాలా బాగుంది అల్లుడూ.... దేముడి దర్శనం బాగా అయింది..... ఇప్పుడు నాకెంతో రిలీఫ్‌గా ఉంది.... మరి మేము బయలుదేరుతాము...." అని తండ్రి అనగానే సింధు కంగారుగా "నాన్నా మీరెందుకిక్కడికొచ్చారు....? మీ అల్లుడుతో మాట్లాడాలనేగా..... ఏం మాట్లాడకుండ తీర్థయాత్ర చేసి వెళ్లిపోదామనుకుంటుంన్నారా...." అని కూతురు తండ్రి మీద విరుచుకుపడింది.

అప్పుడు సంకర్షకి తను పొద్దున ప్రాక్టీసు చేసి పెట్టుకున్న డైలాగ్సు అన్నీ జ్ఞాపకం చేసుకున్నాడు.

"అదేమిటంటే అల్లుడూ....." అన్న మామగార్ని ఏమిటన్నట్లుగా చూశాడు సంకర్ష.

"సింధు ఇప్పుడు మా అమ్మాయి కాదు.... మీ ధర్మపత్ని.... నేను మా అమ్మాయి అన్న హక్కుతో అడగడం భాగుండదు.... మీ సహ ధర్మచారిణి అయిన మా కూతురు అడగమని చెప్పడం వల్లనే అడుగుతున్నాను.....

"మేము బిజినెస్ పీపుల్స్ కదా! మాకు ఎన్నో సెంటిమెంట్సు.... నేనే కొత్త పని ప్రారంభించినా అది సింధు చేతులు మీదుగానే ప్రారంభిస్తాము. ఈ శుక్రవారం మా ఫాక్టరీలో కొత్త యూనిట్ ప్రారంభించబోతున్నాము. అది సింధు చేతులు మీదుగా ప్రారంభించాలనేదే నా కోరిక మీరనుమతిస్తే...." అన్న మామగారి మాటలకు సంకర్ష ఆశ్చర్యంతో నోరు తెరిచాడు.

మామగారి సామర్థ్యానికి బుద్ధి కుశలతకు భార్యా భర్తల చిన్న చిన్న తగాదాల విషయంలో తను తల దూర్చుకూడదనే విచక్షణ సంకర్షలోని జ్ఞాన నేత్రం తెరుచుకుంది.

"మామయ్యగారూ నిన్న రాత్రి తాగి రావడం వలన..." అని ప్రారంభించిన అల్లుడ్ని ఆగమన్నట్లు చూసి "ఇప్పుడా విషయాలేవీ ఎత్తద్దు...."

"అది కాదండీ మామయ్యగారూ.... మొట్టమొదటి సారిగా మీ అమ్మాయి మీద నేను చెయ్యి చేసుకున్నాను.... అందుకు మీరు నన్ను క్షమించాలి."

"మీ గౌరవ మర్యాదల మీద ఒట్టేసి వాగ్దానం చేస్తున్నాను.... నేనెన్నడూ జీవితాంతం ఏ హాట్ డ్రింక్స్ తీసుకోను ఎవరెంత బలవంత పెట్టినా.... మీ అమ్మాయి మీద చెయ్యి చేసుకోను, ప్రామిస్...." అన్న అల్లుని మెచ్చుకోలుగా చూశారు మామగారు.

"మీరిద్దరూ మనసులో ఏం సందేహాలు, భయాలు పెట్టుకోకుండా వెళ్లిరండి.... శుక్రవారం మీ కొత్త యూనిట్ ప్రారంభోత్సవం మీ అమ్మాయి చేతుల మీదుగా జరుగుతుంది. ఇద్దరం తెల్లారేప్పటికీ మీ ఇంట్లో ఉంటాము..... మీరు హాపీగా వెళ్లిరండి...." అని అల్లుడు అత్తమామలకు వీడ్కోలు చెప్పాడు.

దారిలో సింధు తల్లి "ఏమిటండీ అల్లుడు క్షమార్పణలు అంటూ అన్నాడు ఎందుకేమిటీ....?" అని అడిగింది.

"ఆ.... ఏముందీ....? 'వడ్ల గింజలో బియ్యపు గింజ' అని" తేలికగా అన్న భర్తను. తెలీకుండా చూస్తోంది భార్య. ❋